'ముల్కనూరు' సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

భీమదేవరపల్లి, అక్టోబర్ 18: ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి నీరజ తెలిపారు. సంఘంలో మొత్తం 15 డైరెక్టర్ స్థానాలుండగా 4, 6, 10, 11, 13 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు చొప్పున ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉండటంతో ప్రతి నియోజకవర్గం నుంచి ఒక్కరి చొప్పున ఉపసంహరించుకోవడంతో ఐదు డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 4లో బొల్లెపల్లి వీరన్న, జిమ్మల భీంరెడ్డి, 6లో కర్రె మహేందర్, అన్నం తిరుపతిరావు, 10లో మండ శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, 11లో గుగులోతు బాషు, బానోత్ కిషన్, 13లో చవ్వల్ల బుచ్చయ్య, గద్ద అయిలయ్య బరిలో ఉన్నారు. ఇందులో జిమ్మల భీంరెడ్డి, అన్నం తిరుపతిరావు, చీకట్ల రాజయ్య, బానోత్ కిషన్, గద్ద అయిలయ్య ఉపసంహరించుకున్నారు. దీంతో 4లో బొల్లెపల్లి వీరన్న, 6లో కర్రె మహేందర్, 10లో మండ శ్రీనివాస్, 101 గుగులోతు బాషు, 13లో చవ్వల్ల బుచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నీరజ ప్రకటించారు.

ఎన్నికల అధికారి నీరజ, సంఘ జీఎం రాంరెడ్డితో ఏకగ్రీవమైన అభ్యర్థులు

మహాలక్ష్మీదేవిగా వేయిస్తంభాల గుడి రుద్రేశ్వరీదేవి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో రుద్రేశ్వరీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 4వ రోజు నిత్యాహ్నికం రుద్రేశ్వరీదేవికి పంచామృతాభిషేకం, నవరసాభిషేకం, హరిద్రకుంకుమ విలేపనాభిషేకం చతుశష్ఠ ఉపచారపూజ, శతనామార్చన మహిళలతో లక్ష కుంకుమార్చన నిర్వహించి తామరపుష్పాలతో లక్ష్మీనామాలతో భక్తులందరూ దారిద్ర బాధల నుంచి విముక్తి చెందాలని తామరపుష్పాలు సమర్పించి శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించారు. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతి రూపాలని ఆదిపరాశక్తి ధరించి దుష్టసంహారంచేసి క్షీరాద్రిలక్ష్మీగా అవతరించిందని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సీఎంఆర్ షాపింగ్‌మాల్ యజమాని వెంకటరమణ పాల్గొని పూజలు చేశారు. సీఎంఆర్ షాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. నీలం సుహాస్, కోణ శ్రీఖర్, పల్లం రమేశ్, గండ్రాతి రాజు, బొమ్మిరెడ్డి, పల్లి గాయత్రిదేవి సేవలందించారు.

కలెక్టర్‌ను కలిసిన పీఆర్ ఉద్యోగుల సంఘం బాధ్యులు

హనుమకొండ, అక్టోబర్ 18: తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చాగంటి రవి ఆధ్వర్యంలో కలిసి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం ఉపాధ్యక్షుడు ఎండీ అంకుశావళి, అసోసియేట్ అధ్యక్షుడు ముషం రామకృష్ణ, కోశాధికారి మాడుగుల రాజమౌళి, మహిళా అధ్యక్షురాలు దూడపాక సరిత, ప్రధాన కార్యదర్శి ఎ. వనజాకుమారి ఉన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

వరంగల్, అక్టోబర్ 18: నగరంలో దేవీ శరన్నరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. భద్రకాళీ దేవాలయంలో నాలుగోరోజు బుధవారం భద్రకాళీ అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున అర్చకులు నిత్యాహ్నికం నిర్వహించి, అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఉదయం సూర్యప్రభ వాహనసేవ, సాయంత్రం హంస వాహన సేవపై ఊరేగించారు. మహాలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహాన్నదానం నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను ఆలయ ఈవో శేషుభారతి పర్యవేక్షిస్తున్నారు. యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ భాస్కరాయని నర్సింహమూర్తి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా, వరంగల్ ఎంజీఎం దవాఖాన సెంటర్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజు బుధవారం త్రిమూర్తి అలంకరణలో రాజరాజేశ్వరీ దేవీ భక్తులకు దర్శనమిచ్చారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి: మండల కేంద్రంలో అమ్మవారు బుధవారం మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తజన కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, ఇతర పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు గొడిశాల శ్రీనివాస్‌గౌడ్, ముద్రబోయిన శ్రీకాంత్‌యాదవ్, పైడిపల్లి కిరణ్, అఖిల్, అర్జున్, ఫణికుమార్, సాయిగౌడ్, అనిల్, మహేందర్, రత్నకుమారి, కవిత, రుక్మిణి, అరుణ పాల్గొన్నారు.

కాజీపేటలో గాయత్రీమాతగా కొలువుదీరిన దుర్గామాత

మహాలక్ష్మీ దేవి అవతారంలో..

భీమదేవరపల్లి: కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో కొలువుదీరిన భద్రకాళి అమ్మవారు బుధవారం మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మహాలక్ష్మీదేవికి చతుషష్టి సహిత లలితా సహస్రనామార్చన నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్‌రావు, ఉపప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, రాంబాబు, శ్రీకాంత్, రమేశ్, వీరభద్రయ్య, వినయ్‌శర్మ, శరత్‌చంద్ర, శివకుమార్, సిబ్బంది రవీందర్, శ్రీధర్, సందీప్, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

కాజీపేటలో గాయత్రీదేవీగా..

కాజీపేట: కాజీపేట పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో నాలుగో రోజు బుధవారం గాయత్రి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామునుంచే అర్చకులు అమ్మవారిని గాయత్రి మాతగా అలంకరించారు. అర్చకుడు అయినవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు. గాయత్రీ మాత అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు శ్రీనివాస్‌శర్మ, యుగేందర్ శర్మ, యూత్ సభ్యులు మిట్టపల్లి రవీందర్, బెదరికోట రంజిత్, నాగవెల్లి శ్రీధర్, గణేశ్, విజయ్ పాల్గొన్నారు.

పద్మాక్షి దేవాలయంలో..

హనుమకొండ: హనుమకొండ పద్మాక్షి కాలనీలోని శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు బుధవారం పద్మాక్షి అమ్మవారు కూష్మాండ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించినట్లు ఆలయ అర్చకుడు నాగిళ్ల శంకర్‌శర్మ, వేద పండితుడు నాగిళ్ల షణ్ముక పద్మనాభ అవధాని తెలిపారు. భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు ఆపండి

నారక్కపేటలో ఉత్సవాలను అడ్డుకున్న ఎన్నికల అధికారి

నల్లబెల్లి, అక్టోబర్ 18 : మండలంలోని నారక్కపేటలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొనేందుకు బుధవారం సాయంత్రం ఏర్పాట్లు చేసుకున్నారు. వేడుకలు కొనసాగుతుండగా కొందరు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల అధికారి కిరణ్మయి స్థానిక పోలీసులతో కలిసి సాయంత్రం నాలుగు గంటలకే గ్రామానికి వచ్చి బతుకమ్మ సంబురాలు చేయరాదంటూ ఆదేశాలు జారీ చేశారు. సంబురాల్లో పాల్గొనేందుకు వచ్చిన జడ్పీఫ్లోర్ లీడర్‌ను సైతం అడ్డుకున్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా సంబురాలు జరుపుకొంటున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు కాంగ్రెస్ పార్టీకి వంత పాడుతూ ఉత్సవాలను అడ్డుకున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ వేడుకలను ఎన్నికల కోడ్ పేరిట అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని మహిళలు అసహనం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు జడ్పీ ఫ్లోర్‌లీడర్ తెలిపారు.

నారక్కపేటలో అధికారితో చర్చిస్తున్న పెద్ది స్వప్న

విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 18: హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య(డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయం)లో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకురాళ్లు, విద్యార్థినులు కలిసి రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఒక దగ్గర పేర్చి ఆట, పాటలతో కోలాటాలతో అలరించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణం రంగవల్లులతో ఇంద్రధనస్సును తలపించింది. అధ్యాపకురాళ్లు, విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా వేడుకలో బతుకమ్మ పాటలతో మా బతుకులను చల్లంగా చూడు తల్లి అని ప్రార్థించారు. ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.దామోదర్, ఓఎస్డీ డాక్టర్ కె.వీరవెంకటయ్య, అడ్మినిస్ట్రేషన్ డీన్ ప్రొఫెసర్ ఎస్.కవిత, అడ్మిషన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.సుమ, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎం.సుందర్ రామ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డీన్ జి.శంకర్ లింగం, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డీన్ వి.మల్లికార్జున్, పౌరసంబంధాల అధికారి గాదె రాంబాబు, డీన్స్ పాల్గొన్నారు.

న్యూసైన్స్ కళాశాలలో..

హనుమకొండ: హనుమకొండ హంటర్‌రోడ్డులోని న్యూసైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో డిగ్రీ, పీజీ విద్యార్థినులు, ఉపాధ్యాయునీలు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ యూనిట్ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండగ మహిళలకు గొప్ప పండగ అని, మనిషికి ప్రకృతికి మధ్య బంధాన్ని తెలియజేస్తుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. కమలాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ కె. రవీందర్‌రెడ్డి, ఎ. ప్రవీణ్‌కుమార్ యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ వి. మధుకర్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ బీ రవీందర్ పాల్గొన్నారు.

బతుకమ్మలతో చైతన్య విశ్వవిద్యాలయ విద్యార్థినులు

'తనిష్క్' స్టోర్‌లో బతుకమ్మ సంబురాలు

'తనిష్క్'లో..

హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న తనిష్క్ బంగారు వజ్రాభరణాల స్టోర్‌లో బుధవారం పూలతో 9 ఫీట్ల పెద్ద బతుకమ్మను పేర్చి సంబరాలు జరిపారు. తనిష్క్ వరంగల్ ఫ్రాంచైజీ యశోద నారాయణరావు బతుకమ్మ పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, వినియోగదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మకాలే కాకుండా కస్టమర్ల బాండింగ్‌తో వినూత్నమైన ఈవెంట్స్ జరుపుకుంటున్నామని అన్నారు. తనిష్క్ కస్టమర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కోర్టులో...

వరంగల్ లీగల్, అక్టోబర్ 18: తెలంగాణ ప్రత్యేక పండుగని, ప్రపంచంలోనే పూలను పూజించే గొప్ప వేడుక బతుకమ్మ పండుగ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోకా రాధాదేవి అన్నారు. వరంగల్ జిల్లా కోర్టులో మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ మహిళా ఉద్యోగులు, న్యాయమూర్తులతో కలిసి వారు ఈ వేడుకలు పాల్గొన్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బతుకమ్మ పాటలు పాడారు. మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కోకా రాధాదేవి పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెషన్ జడ్జ్ వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ మోహన్, ఉపాధ్యక్షులు ఆనందరావు, మహిళా కార్యదర్శి కవిత, మహిళా కార్యవర్గ సభ్యులు అరుణ, పద్మావతి, న్యాయవాదులు గౌసియా బేగం, న్యాయశాఖ ఉద్యోగులు నజీమా బేగం, పూర్ణిమ, పరిమళ, స్వరూప దీపికా పాల్గొన్నారు.

బతుకమ్మతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోక రాధాదేవి